క్లుప్తంగా

అంగన్‌వాడీ టీచర్, ఆయాల నియామకం

కొండమల్లేపల్లి : మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రానికి పంగ మమతను టీచర్‌గా నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రం అందజేసినట్లు సీడీపీఓ సరళ తెలిపారు. అలాగే 4వ అంగన్‌వాడీ కేంద్రానికి హసీనాను ఆయాగా నియమించినట్లు తెలిపారు.

వినతిపత్రం అందజేత

చింతపల్లి : ఇంటర్మీడియట్ విద్యా బోర్డు కమిషనర్‌గా నవీన్ మిట్టల్‌ను కొనసాగించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని అలూకా డీఐఓ భానునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఇంటర్ వార్షిక పరీక్షలు ముగిసే వరకు ఇంటర్ విద్యా బోర్డు కమిషనర్‌గా నవీన్ మిట్టల్‌ను కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గీతరాణి, వాసురాం, హైమావతి, లింగాస్వామి, సునిత, అంజయ్య, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

మిర్యాలగూడ అర్బన్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని టూటౌన్ సీఐ నిగిడాల సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించని నాలుగు రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటారు సైకిల్ వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టణంలోని టాకారోడ్డు లో పాత ఏపీజీబీవీ బ్యాంకు వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా అతి వేగంగా నడుపుతున్నా నాలుగు బైక్‌లను గుర్తించామని, అంతే కాకుండా ఎక్కువగా శబ్దం వచ్చేలా సైలెన్సర్ లను అమర్చి రోడ్లపై తిరుగుతూ ప్రజలనుబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. దీంతో వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు బైక్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరిచామని పేర్కొన్నారు.

కేఎన్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

మిర్యాలగూడ అర్బన్ : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బండి భిక్షమయ్యను విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. సంఘం డైరీని అందజేసిన అనంతరం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఫ్రాన్సిస్, బచ్చు రామచందర్, శివ రామకృష్ణ,యాదవ్, గంజి పాండు, రాజా, మల్లేష్, సీతారాములు, హేమేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతా'

చందంపేట : చందంపేట మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల కోరిక మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతానని ముత్యాల సర్వయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల కోరిక మేరకు మండల అధ్యక్షుడిగా కొనసాగనున్నట్లు తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కోసం పని చేస్తానని తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, సర్పంచులు కొండల్ రెడ్డి, రామకృష్ణ, శంకర్‌రావు, జక్కుల మున్నయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

పెద్దఅడిశర్లపల్లి : ఇల్లులేని నిరు పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరికె కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిరు పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు అందించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు విజయ్‌కుమార్, రాజశేఖర్ ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన మందారి ఆచాలు అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలతశ్రీనివాస్‌రెడ్డి ఆచాలు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం శివ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నవీన్, శివ, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాచకుడికి అంత్యక్రియలు

మిర్యాలగూడ : మండలంలోని ఆగామోత్కూర్ గ్రామ పరిసర ప్రాంతంలో భిక్షమెత్తుకొని జీవిస్తున్న యాచకుడు శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అఫ్జల్‌అలీ గ్రామస్తుల సహకారంతో యాచకుడికి అంత్యక్రియలు నిర్వహించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

ఆత్మవిశ్వాసంతో అడుగేసేలా..

- నెల రోజుల పాటు విద్యార్థులకు కరాటే శిక్షణ
- మండలంలో నాలుగు పాఠశాలలు ఎంపిక
- ఆసక్తి చూపుతన్న విద్యార్థినులు


కరాటే నేర్చుకుంటున్న విద్యార్థినులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రభుత్వం కరాటే శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసింది. పాఠశాలల్లోని విద్యార్థుల్లో భయాన్ని పాగొట్టేందుకు కరాటే శిక్షణ శిబిరాలను విద్యాశాఖ నిర్వహిస్తుంది. అందులో భాగంగానే మండలంలోని తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం అల్వాల, రంగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాల మొత్తం నాలుగు పాఠశాలలను ఎంపికచేసింది. నాలుగు పాఠశాలల్లో కలిపి సుమారు మూడు వందలకు పైగా విద్యార్థినులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. వారం రోజుల క్రితం ఈ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో..

సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో 6, 7, 8, 9 తరగతుల విద్యార్థినులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వారంలో రెండు రోజులు విద్యార్థినులకు శిక్షణ ఇస్తుండగా నెల రోజుల పాటు శిక్షణ విద్యార్థులకు అందించనున్నారు. గతేడాది మూడు నెలల పాటు శిక్షణ అందించిన ప్రభుత్వం ఈ ఏడాది మాత్రం నెల రోజులకే పరిమితం చేసింది. నెల రోజుల్లో విద్యార్థినులు కరాటేలో మెళకువలు నేర్చుకోవడం సాధ్యం కాదని గతేడాది మాదిరిగానే మూడు నెలల పాటు శిక్షణ అందించనట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆపదసమయాల్లో ఆత్మరక్షణకు మెళకువలు, ఏకాగ్రత పట్టుదల పెరిగేలా శిక్షణ ఇస్తున్నారు. ×మనల్ని మనం రక్షించుకోవడం×తో పాటు ఇతరులను రక్షించటానికి ఉపయోగపడే వెపన్ (నాన్‌చాక్) ఫిజికల్ ఫిట్‌నెస్‌కు పనికొచ్చే కటాఫ్ కాళ్లు చేతులనే ఆయుధాలుగా మలుచుకొని ఎదురివారి దాడి నుంచి రక్షించుకొనేందుకు వివిధ అంశాల్లో సాధన చేయిస్తున్నారు. మూవింగ్ పంచెస్, పవర్ స్టాండింగ్స్, డౌర్ బ్లాక్స్, నైఫెస్‌బ్లాక్స్, కిక్స్ ఫ్రంట్ కిక్స్, సైట్‌కిక్స్, కుక్కిక్‌లతో పాటు జంపింగ్, ఫ్లెయింగ్‌కిక్స్, బ్రేకింగ్స్, తదితర అంశాల్లో తర్ఫీదు ఇస్తున్నారు. విద్యార్థినీలను రెట్టింపు ఉత్సాహంతో కరాటేలో శిక్షణ పొందుతున్నారు. నేర్చుకున్నది భవిష్యత్‌లో కూడా ఉపయోగపడుతుందని, వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు రోగ నిరోధశక్తి పెరుగుతుందనే ఉద్దేశంతో విద్యార్థినులు ఆసక్తి చూపుతున్నారు.

ఆరోగ్యానికి ఉపయోగం



కరాటే ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగంగా ఉంటుందని మా ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించడంతో ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుంటాం. నెల రోజుల వరకు కాకుండా మూడు నెలల పాటు శిక్షణ తరగతులను పొడిగించి పూర్తిగా పట్టుసాధించే విధంగా తయారు చేయాలి.

– నాగార్జునసింధు, విద్యార్థిని

ఇతరులకు రక్షణగా ఉంటా



ప్రస్తుతం మనం నివసిస్తున్న సమాజంలో కరాటే అన్నది చాలా అవసరం. ఆడపిల్లలపై రోజు రోజుకు అఘాహిత్యాలు పెరిగిపోతున్నాయి. ఆపద సమయంలో నన్నునేను ఎలా కాపాడుకోవాలో కరాటేలో నేర్చుకుంటా. నేను నేర్చుకుంటున్న కరాటే ద్వారా ఇతరులను కూడా రక్షిలిగిస్తా.

– ఇందుజా, ఎనిమిదో తరగతి, విద్యార్థిని, జెడ్పీహెచ్‌ఎస్, తిరుమలగిరి

చురుకుదనం పెరుగుతుంది



ప్రస్తుత సమాజంలో కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం. కరాటే మనిషిలో చురుకుధనాన్ని పెంచుతోంది. కరాటేలోని అన్ని అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మాస్టర్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నది. విద్యార్థులు శ్రద్ధగా, కరాటేపై దృష్టి సారిస్తున్నారు. మూడు నెలల పాటు విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది.

– తుమురుగోటి జ్యోతి, హెచ్‌ఎం, ప్రాథమిక పాఠశాల, అల్వాల

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


అంగన్‌వాడీ టీచర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : ఆరోగ్య తెలంగాణనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎంపికైన అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఆయన నియామక పత్రాలను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీల బలోపేతానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, వెలుగూరి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహ, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు


మాట్లాడుతున్న ఎంవీ ఇన్‌స్పెక్టర్ జిలాని

మిర్యాలగూడ టౌన్ : సెల్ ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని మిర్యాలగూడ మోటార్ వెహికల్ (ఎంవీ) ఇన్‌స్పెక్టర్ జిలానీ డ్రైవర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ఆధ్వర్యంలో అద్దె బస్సుల డ్రైవర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు, నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. డీఎం ఇచ్చే సూచనలు, సలహాలను కూడా ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. బస్సు స్టీరింగ్ మన వద్ద ఉన్నంత సేపు వాహనాన్ని ఏకాంతంగా నడపాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఉదయం కాని రాత్రి వేళల్లో కాని ప్రయాణికులు ఉంటే తప్పని చేతులు ఎత్తిన చోట బస్సులు నిలుపుదల చేయాలన్నారు. మిర్యాలగూడ డిపోను ప్రమాద రహిత డిపోగా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డ్రైవర్లు ప్రమాదరహిత మెళకువలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్, ఆర్టీసీ సీఐ ఆర్. సంధ్యారాణిలతో పాటు పలువురు ఉద్యోగ, డ్రైవర్లు , తదితరులు పాల్గొన్నారు. .

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న కొప్పు భాష

దేవరకొండ : ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దళిత మోర్చా జిల్లా పదాధికారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దళితులకు ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, మూడెకరాల భూమి వంటి హామీలను నెరవేర్చకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను మభ్యపెడుతున్నాడని ఆయన ఆరోపించారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించని పక్షంలో కలెక్టరేట్ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. ఈనెల 10నుంచి 25వ రకు శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశాలు పెద్ద ఎత్తున నిర్వహించానలి ఆయన సూచించారు. బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు అంకూరి నర్సింహ, పోతెపాక సాంబయ్య, కొమ్ము వెంకటయ్య, మాస శ్రీను, పరంగి శ్యాం, బాకీ నర్సింహ, వస్కుల సుధాకర్, సైదులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీవిద్య

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండలంలోని గండ్రవానిగూడెం, ఇస్కబావిగూడెం, సీత్యతండా, కలవ్యలపాలెం, భీమనపల్లి, గుర్రప్పగూడెం గ్రామపంచాయతీల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్ల నిర్మాణాన పనులకు శుక్రవారం ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ మోసిన్‌అలీలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ మౌలాలి, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, ఎంపీటీసీ కనకారెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ నరేష్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని ఒకటో వార్డులో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ద్వారా మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు ఖర్చు చేసి నిర్మించే సీసీరోడ్డు పనులను ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షుడు మేకల కాశన్న, ఉప సర్పంచ్ వెంకటేష్, శ్రీని వాస్‌గౌడ్, ఎంఏ.ఖలీం, తిర్పతయ్య పాల్గొన్నారు.

భాషా పండితుల డిమాండ్లు నెరవేర్చాలి

దేవరకొండ : భాషా పండితుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర (ఆర్‌యూపీపీటీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మధు అన్నారు. శుక్రవారం పండిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను వారు సందర్శించి మాట్లాడారు. భాషా పండితులకు పదోన్నతులు కల్పించనందుకు గాను 9,10వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 1వ తేదీనుంచి బోధన నిలిపివేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా నాయకత్వం ప్రతి పాఠశాలను సందర్శిస్తూ భాషా పండితులకు మనోధైర్యం కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాంరెడ్డి, సునీల్, మోహన్, వెంకట్, సత్యనారాయణ, వెంకట్, నరసింహ, శ్రీనివాస్, రషీద పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు కరాటే


కరాటే శిక్షణలో విద్యార్థినులు

పెద్దవూర : బాలికల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని మండల నోడల్ అధికారి కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాలికలకు కరాటేలో నెల రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని వెల్మగూడెం, పెద్దగూడెం, కేజీబీవీ, పెద్దవూర జెడ్పీహెచ్‌ఎస్‌లలోని 8 నుంచి 10వ తరగతి విద్యార్థినుకు ఈ నెల 27 వరకు కరాటేలో శిక్షణ కార్యక్రమం రోజు విడిచి రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్‌లు తక్కెళ్ల నరహరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవార్లకు ఈటల పూజలు


పూజలు నిర్వహిస్తున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని మైషాసురమర్దిని అమ్మవారు పునః ప్రతిష్ఠాపన మహోత్సవానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రతన్‌సింగ్‌నాయక్, సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, సత్యప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు పాల్గొనాన్నరు.

ఘన స్వాగతం పలికిన బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : హైదరాబాద్ నుంచి అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జరిగే అమ్మవార్ల విగ్రహాల పునః ప్రతిష్ఠాపన మహోత్సవానికి వెళ్తున్న బీజేపీ చేరిక కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు శుక్రవారం మిర్యాలగూడ బైపాస్ హనుమాన్‌పేట వై జంక్షన్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈటల రాజేందర్‌ను శాలువాలతో సత్కరించి డైరీలను బహూకరించారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం


అమ్మవార్ల విగ్రహాల వద్ద పూజలు నిర్వహిస్తున్న సిద్దార్థ, తిప్పన విజయసింహారెడ్డి

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో హిషాసురమర్దిని, శ్రీకనకదుర్గ, ఆంకాలమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం రంగరంగ వైభవంగా కన్నుల పండువంగా జరుపుకున్నారు. ఈ మహోత్సవానికి ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నలమోతు సిద్ధార్థ, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సెవ్యానాయక్, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, పీసీసీ కార్యదర్శి కుందూరు రఘువీరారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, డీఎస్పీ వెంకటగిరిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రజలు తెల్ల వారుఝాము నుంచి అమ్మవార్లకు పలు అభిషేకాలను నిర్వహించారు. ప్రజలు నూతన వస్త్రాలను ధరించి చిన్న, పెద్దలు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

బీఎల్‌ఆర్ ఆధ్వర్యంలో లడ్డూ, ప్రసాదం పంపిణీ

అమ్మవార్ల విగ్రహాల పునః ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శుక్రవారం సామాజిక వేత్త, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 10 వేల లడ్డూలతో పాటు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి నాగేశ్వర్‌రావు, హనుమంతు, శ్రీను, స్వామి తదితరులున్నారు.

క్రీడలతో స్నేహభావం


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ

హాలియా : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్ఐ క్రాంతికుమార్, , ఎంపీపీ గౌరవ సలహదారు పురుషోత్తం యాదవ్ అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల సందర్భంగా అనుముల సోములు జ్ఞాపకార్థం గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు. యువత క్రీడల్లో నైపుణ్యత పెంపొందించు కోవాలన్నారు. గ్రామ యువత ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామ యువత ఆధ్వర్యంలో ఎంపీపీ గౌరవ సలహాదారు పురుషోత్తం యాదవ్, హాలియా ఎస్ఐ క్రాంతికుమార్‌ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనుముల యాదయ్య, కో–ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గాదెపాక నాగయ్య, మాజీ సర్పంచ్ బరపటి శ్రీను, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, బాలయ్య, మాజీ చైర్మన్ మెండె కొండల్, గడిద శ్రీను, యల్లయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను విస్మరించిన కేంద్రం



మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందని, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన బూటకమే అని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ రవినాయక్, మల్లం మహేశ్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. క్రీడల అభివృద్ధి, స్కిల్ డెవలప్ మెంటవంటి వాటికి కూడా నిధులు కేటాయించలేదని, మిలియనీర్లు, మిలియనీర్లకు ఈ బడ్జెట ఎక్కువగా ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పతాని శ్రీను, బాబునాయక్, వినోద్, నాగేంద్రప్రసాద్, పల్లాబిక్షం, ఫారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అల్పాహారానికి ఆర్థిక సాయం

త్రిపురారం : మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం సమయంలో అదనపు తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.5వేలను జెడ్పీటీసీ ధనావత్ భారతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నామ రాజు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు గోపి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, సైదులు, మక్లానాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గా, మల్లేశ్వరి, జ్యోతి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలంలోని చింతకుంట్ల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు శుక్రవారం కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి ఆర్థిక సహకారంతో సాయంత్రం స్టడీ అవర్స్ సమయంలో స్నాక్స్ (అల్పాహారం) అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శోభారాణి, చైర్మన్‌లు అంజయ్య, సైదులు, ఉపాధ్యాయులు వెంకట్, రామలింగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని రంగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గాత్తండా ప్రథమ బహుమతి, తూటిపేట గ్రామం ద్వితీయ బహుమతి, రంగుండ్ల గ్రామం మూడో బహుమతిని గెల్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో మెగావత్ మోహన్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని వినతి


ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

దేవరకొండ : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య కోరారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం కలిగిన ప్రతి ఒక్కరికీ రూ.5లక్షలు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, నర్సింహ, శివలింగం, వెంకటమ్మ, భారతమ్మ, వెంకటేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక


చింతపల్లి : ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డిగూడెం, కొట్టాల, పంగవానికుంటతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను శుక్రవారం మాజీ మంత్రి జానారెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చల్మారెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ మొగలాల్, కాట్నం వెంకన్న, కొట్టాల గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా పెద్ద నరసింహ, నాగార్జున బ్రహ్మాచారి, పంగవానికుంటతండా గ్రామ అధ్యక్ష, కార్యదర్శులుగా రవినాయక్, శ్రీనునాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి, నెల్వలపల్లి, దేన్యతండా గ్రామ శాఖ కమిటీలను శుక్రవారం మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్వలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల నాగయ్య, ఉపాధ్యక్షుడిగా దశరథ, గార్లపాటి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిగా మధు, కోశాధికారిగా మల్లేశ్, దేన్యతండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా రమావత్ శ్రీను, ఉపాధ్యక్షుడిగా శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా పంతునాయక్, కోశాధికారిగా రమావత్ కోటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైన్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలి

హాలియా : నిబంధలను విరుద్ధంగా ఇబ్రహీంపేట స్టేజీ వద్ద వ్యవసాయ పొలంలో షెడ్డు ఏర్పాటు చేసి అందులో వైన్స్ నిర్వహిస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలనికోరుతూ పట్టణానికి చెందిన న్యాయవాది అబ్దుల్ హలీం శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, హాలియా ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. మద్యం ప్రియులు తమ వాహనాలను ప్రధాన రహదారిపై నిలపడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే కఠిన చర్యలు తీసుకోని ఆ షాపును అక్కడి నుంచి తరలించాలని వినతిలో పేర్కొన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డిని వివరణ కోరగా మున్సిపాలిటీ నుంచి వైన్స్ వ్యాపారి ఎలాంటి అనుమతులు తీసుకోనందున అతడికి శుక్రవారం నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

హక్కుల సాధనకు ఏఐటీయూసీ పోరాటం

పెద్దఅడిశర్లపల్లి : అంగన్‌వాడీలో పనిచేస్తున్న టీచర్లు, ఆయాల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమతమ్మ అన్నారు. శుక్రవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అజ్మాపురం సెక్టార్‌లోని అంగన్‌వాడీఉల ఏఐటీయూసీలో చేరిన సందర్భంగా ఆమె మాట్లాడారు.అంగన్‌వాడీలో చేసే టీచర్లు,ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో శాంతకుమారి, అనురాధ, సులోచన, నిర్మల, కవిత, వెంకటమ్మ, జ్యోతి, ముత్యాలమ్మ, మమత, అరుణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రయాణికులే ఆర్టీసీకి అండ

మిర్యాలగూడ టౌన్ : ప్రయాణికులే ఆర్టీసీకి అండ అని మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్డులో విద్యుత్ కార్యాలయం ఎదుట 'ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాటాడారు. పయాణికులు చేయి ఎత్తిన చోట బస్సు ఆపాలన్నారు. ఆర్టీసీ బస్సులు ఎక్కి సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. ప్రయాణికులు కోరిన చోట బస్సులను దిగవచ్చని, ఈ విషయంపై ఇప్పటికే ఆర్టీసీ సిబ్బంది, కార్మికులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు ఉన్నారు.